కౌంటింగ్ హాల్‌కు తరలిన ఏజెంట్లు, నాయకులు

చెన్నూర్ రూరల్, జూన్ 4 : మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆదేశాల మేరకు చెన్నూర్ మండలంలోని ఎన్నికల ఏజెంట్లతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎంపీ ఎన్నికల లెక్కింపు ఫలితాల కోసం మంచిర్యాలకు తరలివెళ్లారు. జిల్లాలోని ఐజా ఇంజినీరింగ్ కళాశాలలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల లెక్కింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చెన్నూర్‌తో పాటు కోటపల్లి, భీమారం మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, సీనియర్ నాయకులు పెద్దపోలు సాంబగౌడ్, రాంలాల్ గిల్డా, మారిశెట్టి సాగర్ పాల్గొన్నారు.

కౌంటింగ్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరపు ఏజెంట్లు

లైంగికదాడి కేసులో జైలు శిక్ష

రెబ్బెన, జూన్ 4 : రెబ్బెన మండలం రోళ్లపహాడ్ గ్రామానికి చెందిన సుధాకర్‌కు లైంగిక దాడి కేసులో 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.6500 జరిమానాను ఆసిఫాబాద్ జిల్లా సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ తీర్పు ఇచ్చినట్లు రెబ్బెన సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం..రెబ్బెన మండలం రోళ్ల పహాడ్‌కు చెందిన సుధాకర్, తాండూర్ మండలం గోపాల్‌నగర్‌కు చెందిన యువతిని పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా లొంగదీసుకున్నాడు. ఆ తర్వాత పెళ్లికి నిరాకరించాడు. దీంతో ఆ యువతి 2020 మార్చి 5న రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఐవో అధికారులు రమేశ్, అశోక్, సతీశ్ నిందితుడిని అరెస్టు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. పీపీ జగన్మోహన్‌రావు సాక్షులను విచారించగా నేరం చేసినట్లు రుజువు కావడంతో సుధాకర్‌కు ఐపీసీ సెక్షన్ 376(2)(n),417, 420 ప్రకారం పదేళ్ల జైలు శిక్ష, రూ.6500 జరిమానా విధించినట్లు తెలిపారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, రెబ్బెన సీఐ చిట్టిబాబు, ఎస్ఐ చంద్రశేఖర్, కోర్టు ఆసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రాంసింగ్, సిబ్బంది ని ఎస్పీ సురేశ్‌కుమార్ అభినందించినట్లు పేర్కొన్నారు.

అడవి పందుల దాడిలో గాయపడ్డ వ్యక్తి మృతి

సిర్పూర్(టీ), జూన్ 4 : మండలంలోని జక్కాపూర్ గ్రామానికి చెందిన పిప్రె సంతోష్ (38) ఈనెల 18న అడవి పందుల దాడిలో గాయాలపాలై చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం జక్కాపూర్ గ్రామానికి చెందిన సంతోష్, దుర్గం రాంచందర్ మే 18న సిర్పూర్(టీ)లో పనికి వెళ్లి బైక్‌పై తిరిగి వస్తుండగా జక్కాపూర్ గ్రామ సమీపంలో ఒక్కసారిగా పందుల గుంపు అడ్డుగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాయి. కింద పడ్డ సంతోష్‌పైకి పందుల గుంపు దూసుకరావడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని సంతోష్‌ను కాగజ్‌నగర్‌కు అక్కడి నుంచి మంచిర్యాలకు అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సంతోష్‌ను ఇంటికి తీసుకొచ్చారు. సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి తమ్ముడు పిప్రె చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కార్మికుడి కుటుంబానికి చెక్కు అందజేత

రెబ్బెన, జూన్ 4: అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సింగరేణి ఉద్యోగి రాజేశ్వర్‌రావు కుమారుడు కిరణ్‌కుమార్‌కు రూ.4 లక్షల చెక్కును బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో మంగళవారం అందించినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. మంగళవారం సాయంత్రం గత కొద్దికాలం పెండింగ్ లో ఉన్న లమ్సమ్ డబ్బులు క్లియర్ అయినవి. ఇందుకు సంబంధించి మొత్తం రూ.5 లక్షల చెక్కును జీఎం కార్యాలయంలో అందజేశారు.

సర్కులర్లు డిజిటలైజేషన్ చేయాలి

రెబ్బెన, జూన్ 4: సింగరేణి సంస్థలో జారీ చేసే ప్రతి సర్కులర్ డిజిటలైజేషన్ చేయాలని బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి జీఎం, ఏరియా ఎస్ఓటూజీఎం మచ్చగిరి నరేందర్ సూచించారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏరియాలోని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు, సూచనలు చేశారు. గతంలో జారీ చేసిన ప్రతి సర్కులర్ డిజిటలైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు. భూ నిర్వాసితులు, అద్దె వాహనాల యజమానుల సంఘం సమ్మెకు పిలుపునివ్వడంతో అద్దె వాహనాల విషయంపై గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ నాయకులతో సమావేశమై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ (ఎజీఎం) తిరుమల్‌రావు, పీవో సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, అ ధికారులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, జూన్ 4 : సింగరేణి సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మల్లికార్జున్, నర్సింగారావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు సింహాచలం అశోక్, సత్తయ్య, శంకర్, రాజేంద్రప్రసాద్, సదానందం, లక్ష్మయ్య, కల్యాణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ స్లిప్పులు అందజేయాలి

రెబ్బెన/తాండూర్, జూన్ 4: బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీ, గోలేటి సీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్ లలో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీఎంపీఎఫ్ సమస్యపై అధికారులకు వినతి పత్రాలు అందించినట్లు ఏఐటీయూసీ ఖైర్‌గూడ ఓసీపీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఖైర్‌గూడ ఓసీపీ ఇన్‌చార్జి మేనేజర్ రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందించారు. తాండూర్‌లో బెల్లంపల్లి ఏరియా వర్క్‌షాప్ ఇంజినీర్ నరేశ్‌కు పిట్ కార్యదర్శి కోడం అశోక్ ఆధ్వర్యంలో, నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సీఎంపీఎఫ్ లోన్‌ల కోసం దరఖాస్తులు చేసుకొని చాలా రోజులవుతుందని ఆన్‌లైన్ క్లియర్ కాక పోవడంతో ఇబ్బంది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శులు జూపాక రాజేశ్, కే కిరణ్‌బాబు, శేషు, దివాకర్, పిట్ కార్యదర్శులు ఎంబటి రామయ్య, అశోక్, పిట్ సహాయ కార్యదర్శి ఓదేలు, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు నరేశ్, ఆవుల మల్లేశ్, అల్లాడి కొటి, దీలిప్, తిరుపతి, కుమారస్వామి, షిఫ్ట్ ఇన్‌చార్జి అంజయ్య, సురేశ్ కోరి, వసీం, మాధవరెడ్డి, గజ్జల రాజయ్య, నాయకులు కొడురి రమేశ్, రాజన్న, ధర్మయ్య, రాంకిషన్, గోపాల్, సుధాకర్, సుధీర్, శంకర్, సేఫ్టీ కమిటీ సభ్యులు వసీమ్, మాధవరెడ్డి, శ్రీనివాస్, తదితరులున్నారు.

పనులు పూర్తయ్యేనా..!

- కోటపల్లి ప్రాథమిక పాఠశాలలో అరకొర సౌకర్యాలు
- బిల్లుల్లో జాప్యం.. నిలిచిన అదనపు గదుల నిర్మాణం
- పునఃప్రారంభం నాటికి డౌటే..!
- విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరుతున్న తల్లిదండ్రులు

కోటపల్లి ప్రాథమిక పాఠశాల.. సమస్యలకు నిలయంగా మారింది. అసంపూర్తి నిర్మాణాలు, అసౌకర్యాలతో విద్యార్థులకు స్వాగతం పలుకనున్నది. ప్రభుత్వ పట్టింపులేని తనం.., బిల్లుల్లో జాప్యం.., అధికారుల నిర్లక్ష్యం చిన్నారులకు శాపంగా మారుతున్నది. కేసీఆర్ ప్రభుత్వం రూ.14 లక్షలతో అదనపు గదుల నిర్మాణం చేపట్టింది. పనులు చివరి దశకు చేరుకున్నా, బిల్లుల్లో జాప్యంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. పాఠశాలలు తెరుచుకునే లోగా పనులు పూర్తయ్యేనా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. **- కోటపల్లి, జూన్ 4**

అసౌకర్యాల నడుమ కోటపల్లి ప్రాథమిక పాఠశాల

కోటపల్లి ప్రాథమిక పాఠశాలలో 80 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గదులత కొరత కారణంగా, అదనపు తరగతి గదుల నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం 'మన ఊరు-మన బడి' కింద రూ.14 లక్షలు మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ వెంటనే పనులు చేపట్టాడు. పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో బిల్లుల్లో జాప్యం ఏర్పడింది. దీంతో పనులను చివరి దశలోనే వదిలేశాడు. రూ.6 లక్షలతో మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణం జరుగుతుండగా, పనులు చివరి దశలో అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ఈ విద్యా సంవత్సరం కూడా విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవు. పాఠశాలల పునఃప్రారంభం వరకు పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశిస్తున్నా, ఆ దిశగా అడుగులు పడినట్లు కనిపిస్తలేదు. పాఠశాలలో అదనపు తరగతి గతి నిర్మాణం పూర్తి కాకపోతే ఇరుకుగదిలో విద్యార్థులు ఉండాల్సిన పరిస్థితి ఎదురుకానున్నది. మరుగుదొడ్ల నిర్మాణం కూడా పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు పడేఅవకాశం ఉన్నది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, పాఠశాల పునఃప్రారంభంనాటికి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

అసంపూర్తి నిర్మాణంలో అదనపు తరగతి

❖ ఇబ్బందులు తప్పేలా లేవు..

మా బడిని కూలగొట్టి, కొత్త బిల్డింగ్ కట్టడం వల్ల పోయిన ఏడాదే ఇబ్బందులువడ్డం. ఇప్పుడు ఒకటి నుంచి ఐదు తరగతులకు ఒకటే తరగతి గది ఉంది. అందులోనే చదువుకుంటున్నాం. కొత్తగా కడుతున్న గది పూర్తయితే మాకు ఇబ్బందులుడయనుకున్నం. కానీ, ఇంకా పూర్తి కాలేదు. దీంతో పాటు, మరుగుదొడ్ల నిర్మాణం కూడా ఇంకా పూర్తి కాలేదు. బడులు తెరిచే నాటికి ఇలానే ఉంటే ఈ ఏడాది కూడా మాకు ఇబ్బందులు తప్పేలాలేవు. **- అంజి, విద్యార్థి**

❖ పూర్తయితే ఇబ్బందులు తీరుతయ్..

మా పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతితో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయితే విద్యార్థుల ఇబ్బందులు తీరుతయ్. అదనపు తరగతి గదుల నిర్మాణం ఇంకా పూర్తికావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో పరిస్థితి బాగోలేదు. పాఠశాలలు తెరిచేనాటికి పనులు పూర్తయితే సౌకర్యవంతంగా ఉంటుంది.

- అంజన్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు, కోటపల్లి

కమల వికాసం

- 90,932 ఓట్ల ఆధిక్యతతో బీజేపీ అభ్యర్థి నగేశ్ గెలుపు
- ఆరు ఆసెంబ్లీ నియోజకవర్గాల్లో మెజార్టీ
- ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్‌కు ఆధిక్యత

ఆదిలాబాద్, జూన్ 4(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి గొడం నగేశ్ 90,932 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన ఓట్ల లెక్కింపు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో ఆదిలాబాద్, బోథ్.. పాలిటెక్నిక్ కళాశాలలో నిర్మల్, ముథోల్, ఖానాపూర్.. సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. రిటర్నింగ్ అధికారితోపాటు పరిశీలకుల సమక్షంలో స్ట్రాంగ్ రూంలను తెరిచి కౌంటింగ్ ప్రారంభించారు. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. తర్వాత ఈవీఎంలలో పోలైన ఓట్లను కౌంట్ చేశారు. మొదటి రౌండ్ నుంచి బీజేపీ అభ్యర్థి గొడం నగేశ్ ఆధిక్యత కనపబరుస్తూ వచ్చారు. 23 రౌండ్ల ఓట్ల లెక్కింపు కొనసాగగా చివరి రౌండ్ ముగిసే సరికి నగేశ్‌కు 5,58,103 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు 4,71,220 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లోనూ బీజేపీ ఆధిక్యత ప్రదర్శించింది. గొడం నగేశ్‌కు 9,232 ఓట్లు రాగా.. ఆత్రం సుగుణకు 5,183 ఓట్లు వచ్చాయి.

ఎంపీగా విజయం సాధించిన నగేశ్‌ను ఎత్తుకున్న బీజేపీ నాయకులు

పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఆరు నియోజకవర్గాల్లో బీజేపీకి ఆధిక్యత లభించింది. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సుగుణకు మెజార్టీ వచ్చింది.

మొదటి రౌండ్ నుంచి ఆధిక్యత..

విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి మొదటి రౌండ్ నుంచి ఆధిక్యత లభించింది. మొత్తం 23 రౌండ్లకు ప్రతి రౌండ్‌లో బీజేపీ ముందంజలో నిలిచింది. మొదటి రౌండ్‌లో బీజేపీకి 8806 ఓట్లు, రెండో రౌండ్‌లో 20,326, మూడో రౌండ్‌లో 27,657, నాలుగో రౌండ్‌లో 31,965, ఐదో రౌండ్‌లో 32,794, ఆరో రౌండ్‌లో 34,846, ఏడో రౌండ్‌లో 37,649, ఎనిమిదో రౌండ్‌లో 46,118, తొమ్మిదో రౌండ్‌లో 48,385, పదో రౌండ్‌లో 50,983, పదకొండో రౌండ్‌లో 50,913, పన్నెండో రౌండ్‌లో 53,543, పదమూడో రౌండ్‌లో 57,290, పద్నాలుగో రౌండ్‌లో 57,029, పదిహేనో రౌండ్‌లో 62,470, పదహారో రౌండ్‌లో 62, 427, పదిహేడో రౌండ్‌లో 62,366, పద్దెనిమిదో రౌండ్‌లో 68,134, పంతొమ్మిదో రౌండ్‌లో 74,790, ఇరవయ్యో రౌండ్‌లో 78,318, ఇరువై ఒకటో రౌండ్‌లో 81, 994, ఇరువై రెండో రౌండ్‌లో 85,447, ఇరువై మూడో రౌండ్‌లో 86,883 ఓట్ల అధిక్యత లభించింది. పోస్టల్ ఓట్లు 4049 కలుపుకుని చివరి రౌండ్ ముగిసే సరికి బీజేపీ అభ్యర్థి గొడం నగేశ్ 90,932 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. విజయం సాధించిన నగేశ్‌కు రిటర్నింగ్ అధికారి రాజర్షి షా ధ్రువీకరణ పత్రం అందజేశారు. బీజేపీ విజయంపై ఆ పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నాయి.

సమస్యల పరిష్కారానికి కృషి : గొడం నగేశ్, ఎంపీ, బీజేపీ

ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీగా విజయం సాధించిన గొడం నగేశ్ తెలిపారు. ఇందుకు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేల సహకారం తీసుకుంటానన్నారు. సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, రైల్వే పనులు, విద్య, ఆరోగ్యంతోపాటు కేంద్రం పరిధిలో ఉన్న పనులను పూర్తి చేస్తానని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

సకాలంలో ధ్రువ పత్రాలు సమర్పించాలి

మందమర్రి రూరల్, జూన్ 4 : పట్టణంలోని ఆదర్శ(మోడల్)పాఠశాలకు ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా ధ్రువ పత్రాలను అందజేయాలని ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి మంగళవాం ఒక ప్రకటనలో తెలిపారు. లేకపోతే సీటు రద్దు చేస్తామని పేర్కొన్నారు. మందమర్రి ఆదర్శ(మోడల్) పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షా ఫలితాల ఆధారంగా 100 మంది విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసినటుల తెలిపారు. 7వ తరగతిలో ఖాళీ రెండు సీట్లకు గాను ఇద్దరి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 8, 9,10వ తరగతుల్లో ప్రస్తుతం సీట్లు ఖాళీగా లేవని, పాఠశాల ప్రారంభమయ్యాక ఖాళీ ఉంటే మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని వివరించారు. అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుంచి వారి పదోతరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. 6, 7వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపికైన అభ్యర్థుల జాబితా బుధవారం ఉదయం 10 గంటలకు పాఠశాల నోటీసు బోర్డులో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు ఫోన్ ద్వారా కూడా సమాచారం అందుతుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వివరించారు.

కుమ్రం భీం జిల్లాలో మిశ్రమ ఫలితాలు

కాగజ్‌నగర్, జూన్ 4 : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు మిశ్రమంగా వచ్చారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 26,940 లీడ్ రాగా, సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీకి 8,369 ఓట్ల లీడ్ వచ్చింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలికలు)లో మంగళవారం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు 73,996 ఓట్లు.., బీజేపీ అభ్యర్థి గొడం నగేశ్‌కు 47,056.., బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు 38,597 ఓట్లు పోల్ అయ్యాయి. సిర్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి 62,956.., బీజేపీ అభ్యర్థి 71,325, బీఆర్ఎస్ అభ్యర్థి 19,840 ఓట్లు సాధించారు.

ఆర్థిక సాయం

దండేపల్లి, జూన్ 4 : దండేపల్లి మండల కేంద్రానికి చెందిన వేమునూరి సత్యనారాయణ భార్య కమల.. ఇటీవల ఉపాధి పనులకు వెళ్లి, వస్తుండగా ట్రాలీ బోల్తాపడి తీవ్రంగా గాయపడింది. కాగా, సత్యనారాయణ 1988-99 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు ఆపన్నహస్తం అందించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.32వేలు అందించారు.

సాయం అందజేస్తున్న చిన్ననాటి మిత్రులు

వాహన పన్ను సకాలంలో చెల్లించాలి

మంచిర్యాల ఏసీసీ, మే 4 : మంచిర్యాల జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పన్నును సకాలంలో ముందస్తుగా చెల్లించాలని జిల్లా రవాణాశాఖ అధికారి టీ సంతోష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో చెల్లించకపోతే తనిఖీల సమయంలో సరైన పత్రాలు లేకుండా పట్టుబడితే వాహన పన్నుపై అపరాధ రుసుం మొదటి నెల 50 శాతం, రెండో నెల 100 శాతం, మూడో నెల 200 శాతంగా వసూలు చేయనున్నట్లు హెచ్చరించారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి, సకాలంలో వాహన పన్ను చెల్లించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలి

దహెగాం, జూన్ 4 : పదోవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దహెగాం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ అమరేందర్ సూచించారు. కళాశాలలో ప్రస్తుతం సీఈసీ, బైపీసీ గ్రూపులు ఉన్నాయన్నారు. ఎంపీసీ గ్రూపు కూడా మంజూరయ్యే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులకు అవగాహన కలిపించేందకు అధ్యాపక బృందాలు గ్రామాల్లో తిరుగుతూ కళాశాలలో చేరేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొక్కలు నాటుతున్న మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జి సంపత్

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

- మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జి సంపత్

లక్షెట్టిపేట, జూన్ 4 : పర్యావరణ రక్షణ అందరి బాధ్యత అని మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ సంపత్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణ న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని రక్షించాలని సూచించారు. అనంతరం కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్ర అధికారి స్వామి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్, ఏ�జీపీ పద్మ, న్యాయవాదులు కారుకూరి సురేందర్, గాండ్ల సత్యనారారయణ, తిరుపతి స్వామితో పాటు న్యాయవాదులు, అటవీ శాఖ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న కోచ్‌లు

ముగిసిన శిక్షణ శిబిరాలు

కాసిపేట, జూన్ 4 : బెల్లంపల్లిలో మే 1 నుంచి పలు విభాగాల్లో ఇస్తున్న శిక్షణ శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం ధ్రువీకరణ పత్రాలు అందించారు. కోచ్‌లు మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం, ఆత్మరక్షణకు ఇలాంటి విద్యలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కోచ్‌లు, విద్యార్థులను ప్రొత్సహిస్తూ సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ మెటీరియల్ అందించిన డీవైఎస్‌వో రాజీవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాక్సింగ్ కోచ్ బొడ్డు రామకృష్ణ, తైక్వాండో కోచ్ బోగె రాజేశ్, ఫుట్‌బాల్ కోచ్ అనిత, చెపక్‌తక్రా కోచ్ బోగె అశోక్ పాల్గొన్నారు.

నీట్‌లో కాగజ్‌నగర్ విద్యార్థుల ప్రతిభ

కాగజ్‌నగర్, జూన్ 4 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన విద్యార్థులు నీట్ జాతీయ స్థాయిలో జరిగిన పోటీ పరీక్షలో ప్రతిభ చూపారు. ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మెడి చరణ్‌దాస్-వసంత కొడుకు మెడి చంద్ర కిరణ్ నీట్ పరీక్షలో 522 మార్కులు సాధించాడు. అలాగే పట్టణానికి చెందిన దాసరి లక్ష్మణ్-దాసరి మమత కూతురు దాసరి సహస్ర 560 మార్కులతో ఎంబీబీఎస్‌లో సీటు సాధించారు. దీంతో కాలనీవాసులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. పట్టణంలోని నవోదయ విద్యాలయానికి చెందిన విద్యార్థులు సైతం నీట్ పోటీ పరీక్షలో ప్రతిభ చూపారు.

కాంగ్రెస్ సంబురాలు

భీమారం, జూన్ 4 : పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ గెలుపొందడంతో మండల కేంద్రంలోని ఆవుడం క్రాస్ రోడ్డు సమీపంలో కాంగ్రెస్ నాయకులు పటాకులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జర్పుల రాజ్ కుమార్ నాయక్, నాయకులు ఉష్కమల్ల పున్నం చందు, ఉష్కమల్ల శ్రీనివాస్, కోట రవి, మాజీ సర్పంచ్ దర్శనాల రమేశ్, వేల్పుల పర్వతాలు, బానోత్ విజయ్, బోయిని మహేశ్, ఫక్రొద్దీన్, కొత్త సత్తిరెడ్డి తదితరులు పాల్గన్నారు.

ముత్యంపల్లిలో..

కాసిపేట, జూన్ 4 : కాసిపేట మండలం ముత్యంపల్లిలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. జిల్లా యూత్ నాయకులు పుర్ర కుమారస్వామి యాదవ్, ముత్యంపల్లి అధ్యక్షుడు దారవేణి రాజన్న, ప్రధాన కార్యదర్శి రేషవేణి ఓదేలు, కో-ఆప్షన్ సిరాజ్‌ఖాన్, బీసీ సెల్ ప్రెసిడెంట్ స్వామి, యూత్ ప్రెసిడెంట్ మారం రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పంబాల అరవింద్, రామ్మూర్తి, మారం సురన్న, పాలగేణి మహేశ్, బోయిని శ్రీనివాస్, పోలవేణి పోశన్న, బోయిని మల్లేశ్, మంద శ్రీనివాస్, బోయిని లక్ష్మణ్, రేషవేణి రాజు, పెంద్రం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో టీడీపీ సంబురాలు

శ్రీరాంపూర్, జూన్ 4 : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ విజయంపై మంగళవారం సాయంత్రం శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద నాయకులు సంబురాలు చేసుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కుంచే భూపతి, నస్పూర్ పట్టణాధ్యక్షుడు తలారి రాజుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పటాకులు కాల్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గరిగంటి రాజయ్య, మల్లయ్య, మొండయ్య, ప